**ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం**

**విజయవాడ కేంద్రం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 17-10-2025 సమయం : సాయంకాలం 6 గం. 45 ని. లు**

**ముఖ్యాంశాలు**

1. కేంద్ర ప్రభుత్వ ఆత్మ నిర్భర్ భారత్ సాధనకు ఆంధ్ర ప్రదేశ్ కీలకంగా మారనున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.

2. కేంద్ర ప్రభుత్వ సహాకారంతో ఆంధ్రప్రదేశ్ కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

3. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలులో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఈరోజు పర్యటిస్తారు.

4. డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది.

5. అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినాన్ని ఈ రోజు నిర్వహిస్తున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ సాధనకు ఆంధ్ర ప్రదేశ్ కీలకంగా మారనున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. కర్నూలు పట్టణ సమీపంలోని నన్నూరు వద్ద "సూపర్ జి.ఎస్.టి. - సూపర్ సేవింగ్స్ " పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన నిన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 13,429 కోట్ల రూపాయలతో చేపట్టిన ప్రాజెక్టులకు దృశ్య మాధ్యమం విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రధానమంత్రి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత నిస్తోందన్నారు. రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోందని నరేంద్ర మోదీ పేర్కొంటూ .....

వాయిస్ 33 సెకన్లు

ఇదిలా వుండగా ఆంధ్రప్రదేశ్ పర్యటన ఎంతో ఆనందంగా ఉందని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. పరిశ్రమలను బలోపేతం చేసి.. పౌరులను శక్తిమంతం చేసేలా అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మౌలిక సదుపాయాలను కల్పించే కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

అంతకుముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, దేశ భవిష్యత్ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న కీలక

నిర్ణయాలు ప్రగతి వేగం పెంచడానికి దోహదం చేస్తున్నాయని అన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్ల రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలియజేస్తూ ....

వాయిస్ 24 సెకన్లు

అలాగే ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ

వాయిస్ 29 సెకన్లు

మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది. హైదరాబాద్లోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిన్న మంత్రి వర్గం సమావేశమైంది. సమావేశ నిర్ణయాలను సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రికేయులకు వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామనీ తెలిపారు. కొనుగోలు సమయంలోనే సన్న వడ్లకు 500 రూపాయల అదనపు నగదు చెల్లించాలని తీర్మానించిందని

చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లలో అధునాతన సౌకర్యాలతో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలులో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఈరోజు పర్యటిస్తారు. ఈసందర్భంగా పల్లె పండుగ 2.0లో భాగంగా పూర్తి అయిన 117 పనులకు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం శివకోడు వద్ద బహిరంగ సభలో ప్రసంగించనున్నారని అధికారులు తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

చిత్తూరు పార్లమెంటు పరిధిలో 200 కోట్ల రూపాయలతో ఎల్పీజీ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కానుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నిన్న మాట్లాడుతూ జిల్లాలోని పూతలపట్టు మండలంలో ఇండియన్ ఆయిల్ ఎల్పీజీ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. వీటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందని తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు, సాంకేతిక సహకారం తో పాటు ఇన్నోవేషన్ భాగస్వామ్యాలను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్విట్జర్లాండ్ , జర్మనీ దేశాలలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ పలువురు పారిశ్రామిక ప్రముఖులు సీఈవోలు, పలుసంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. నిన్న స్విట్జర్లాండ్, జర్మనీ దేశాలలోని సంస్థల ప్రతినిధులతో సమావేశమై పరస్పర సహకార అవకాశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నైపుణ్యం కలిన మానవ వనరులు, 'ప్లగ్-అండ్-ప్లే' మౌలిక సదుపాయాలతో కూడిన టెక్స్‌టైల్ క్లస్టర్‌ల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం గురించి వివరించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

అంతర్జాతీయ దారిద్ర్యనిర్మూలన దినాన్ని ఈరోజు పాటిస్తున్నారు. ప్రతి ఏటా అక్టోబర్ 17వ తేదీన దారిద్ర్య నిర్మూలన దినంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ మేరకు 1992 డిసెంబర్ 22వ తేదీన ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ తీర్మానం ఆమోదించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఎగుమతులకు అనుగుణంగా మత్స్య ఉత్పత్తుల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్ సూచించారు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో మత్స్యశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మత్స్య ఉత్పత్తుల పెంపకాన్ని పెంచేందుకు ఆక్వా చెరువులకు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ప్రయోజనాలను లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలని తెలిపారు.

======================

పేదలకు మెరుగైన వైద్యసేవలు చేరువ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన -ఏబీపీఎం-జేఏవై , ఎన్టీఆర్ వైద్యసేవ ఆరోగ్య బీమా పథకాలకు అర్హత పొందిన 1.58 కోట్ల కుటుంబాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ -ఎన్‌హెచ్ఏ వెల్లడించింది. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన'. పథకం ప్రారంభమై ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్‌హెచ్ఏ 2024-25వార్షిక నివేదికను నిన్న విడుదల చేసింది.ఈ పథకం కింద రాష్ట్రంలో ఏబీపీఎం-జేఏవై కింద 78,65,341 కుటుంబాలు ఉంటే.. ఎన్టీఆర్ వైద్యసేవ కింద 80,30,658 కుటుంబాలు ఉన్నాయని పేర్కొంది.అలాగే తెలంగాణలో అర్హత కలిగిన కుటుంబాలు 39,78,169 ఉన్నాయని నివేదికలో పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

ఆంధ్రప్రదేశ్, యానాం మీదుగా దిగువ ట్రోపో ఆవరణంలో తూర్పు, ఈశాన్య గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో.. రానున్న మూడు రోజులపాటు  ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం అధికారి జి. లక్ష్మి తెలియజేస్తూ..

..వాయిస్.. 26 సెకన్లు

తెలంగాణలోనూ రానున్న రెండురోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = =